క్లుప్తంగా

అన్ని డిపోల్లో బీసీ కమిటీలు వేయాలి



ఖలీల్‌వాడి: నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిజామాబాద్ ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సమావేశం నిర్వహించినట్లు రాష్ట్ర ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ రావు ఆదివారం తెలిపారు. ఆర్టీసీ హక్కులతో కొత్త రీజినల్ కమిటీ వేస్తామని తెలిపారు. నిజామాబాద్ రీజియన్ లోని అన్ని డిపోల్లో బీసీ కమిటీలు వేయాలని బీసీ నాయకులకు సూచించారు.

హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి



ఖలీల్ వాడి: నిజామాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుళ్లుగా ఇద్దరికీ హెడ్ కానిస్టేబుళ్ల పదోన్నతి వచ్చినట్లు రైల్వే ఎస్సై సాయి రెడ్డి తెలిపారు. పదోన్నతి పొందిన సీనానాయక్, కృష్ణయ్యలకు రైల్వే ఎస్సై, సిబ్బంది సన్మానం చేశారు.

11న బీఎల్‌టీయూ రాష్ట్ర మహాసభలు



నిజామాబాద్ సిటీ : తెలంగాణ బహుజన బీడీ కార్మిక సంఘం 2వ రాష్ట్ర మహా సభలు ఈనెల 11, 12 నిర్వహించనున్నట్లు బీఎల్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు సిద్దిరాములు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని శివాజీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిరాములు మాట్లాడుతూ.. ఈనెల 11న తిలక్‌గార్డెన్ నుంచి భారీ ర్యాలీ నిర్వహించి పాత కలెక్టర్ గ్రౌండ్‌లో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 12న అంబేడ్కర్‌భవన్‌లో ప్రతినిధుల సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా జిల్లా మంత్రి సీతక్క, నల్ల సూర్య ప్రకాష్, జయరాజ్, ఏపూరి సోమన్న, సుభద్రలు పాల్గొంటారని తెలిపారు.

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన ఉమ్మడి జిల్లా నాయకులు



బోధన్: ఇటీవల నూతనంగా ఎన్నికైన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రం శేఖర్‌ను ఆదివారం హైదరాబాద్‌లో ఆపార్టీ ఉమ్మడి జిల్లా నాయకుల బృందం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు సూచించారని బోధన్ కు చెందిన నాయకులు తెలిపారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి గైని గంగాధర్, ప్రతినిధి నీరడి ఈశ్వర్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సింగాడే పాండు,హరిలాల్ నాయక్, ప్రధాన కార్యదర్శి సంతోష్, బోధన్ నియోజక వర్గ ఇన్‌చార్జి నీరడి రవి తదితరులు పాల్గొన్నారు.

నేడు శివాలయంలో పూజలు

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలోని నవనాథ సిద్దుల గుట్టపై గల శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే స్వామివారి ఉత్సవ విగ్రహాలకు ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకీసేవ నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	103,900	వెండి(కిలో)	1,23,500
22 క్యారెట్స్	95,922		- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	180
	(కిలోకు)	లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	30	గాజరుగడ్డ	30	60
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	25	50
బీరకాయ	40	80	దోసకాయ	20	40
దొండకాయ	30	60	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	80	140	గోబిగడ్డ	15	30
కాకరకాయ	20	40	గోబిపువ్వు	25	50
వంకాయ	40	80	బీట్‌రూట్	30	60
పాలకూర	40	80	కరివేపాకు	40	80
మెంతికూర	70	120	చామగడ్డ	30	60
కొత్తిమీర	50	90	చిక్కుడుకాయ	40	80
పుదీనా	40	80	గోరుచిక్కుడు	40	80
క్యాప్సికం	40	80			

-సుభాష్‌నగర్

చంద్రశేఖర్ కాలనీలో సమస్యల తిష్ట

- అధ్వానంగా మారిన రోడ్లు
- ఎటు చూసినా చెత్త చెదారమే



మట్టిరోడ్డుపై నిలిచిన వర్షపు నీరు



గుంతలమయంగా ఉన్న చంద్రశేఖర్‌కాలనీకి వెళ్లే రోడ్డు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని చంద్రశేఖర్ కాలనీలో సమస్యలు తిష్టవేశాయి. కాలనీలో రోడ్లు అధ్వానంగా మారాయి. ఎటు చూసినా చెత్త చెదారం, అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలు దర్శనమిస్తున్నాయి. దీంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురిసినా వర్షాలకు బీటీ, సీసీ రోడ్లు ధ్వంసమై ప్రమాదకర గుంతలు ఏర్పడ్డాయి. మరికొన్ని ప్రాంతాల్లో మట్టి రోడ్లు ఉండటంతో గుంతల్లో నీళ్లు నిలుస్తున్నాయి. వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

చెత్త కుండీలు కరువు

కాలనీలో ఎక్కడ కూడా చెత్త వేయడానికి చెత్త కుండీలు లేవు. దీంతో స్థానికులు ఇళ్ల నుంచి చెత్తను తీసుకవచ్చి రోడ్ల మీద, పక్కన పారబోస్తున్నారు. చెత్త కారణంగా దుర్వాసన వెదజల్లుతోంది. కాలనీలో ఏళ్ల క్రితం నిర్మించిన డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా మారింది. మురుగునీరు ఎక్కడిక్కడ నిలుస్తోంది. మురుగునీటిలో చెత్త చెదారం ఉండడంతో పాటు పిచ్చి మొక్కలు మొలుస్తున్నాయి. పరిసరాలు కంపుకొడుతున్నాయి. సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.



రోడ్డు పక్కన వేసిన చెత్త



డ్రెయినేజీలో నిలిచిన మురుగునీరు

సమస్యలు పరిష్కరించాలి

కాలనీలో అన్నీ సమస్యలే ఉన్నాయి. పరిసరాలు ఆధ్వానంగా మారాయి. సంబంధిత అధికారులు రోడ్లు బాగు చేయించాలి. చెత్త చెదారం రోడ్డు మీద వేయకుండా చెత్త కుండీలు ఏర్పాటు చేయాలి. నూతన డ్రెయినేజీ వ్యవస్థను నిర్మించాలి. సమస్యలను పరిష్కరించాలి. - గంగమ్మ, కాలనీవాసి

మాధవ సేవే కాదు.. మానవ సేవ చేద్దాం



ఘన్‌పూర్ లో గణేశ్ మండపం వద్ద రక్తదానం చేస్తున్న యువసేన యూత్ సభ్యులు



మండపం వద్ద పూజలు చేస్తున్న ఎస్‌ఐ షరీఫ్

డిచ్‌పల్లి: యువత మాధవ సేవతో పాటు మానవ సేవ లో ముందుండాలని డిచ్‌పల్లి ఎస్‌ఐ ఎండీషరీఫ్ అన్నారు. డిచ్‌పల్లి మండలం ఘన్‌పూర్ గ్రామంలో యువసేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు.21 మంది యువకులు ఉత్సాహంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ ఎండీషరీఫ్ మాట్లాడారు. రక్తదానం చేసి ప్రాణదాతలు నిలవాలని జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ బుస్స అంజనేయులు పేర్కొన్నారు. గత సంవత్సరం యువసేన యూత్ జిల్లాలోనే మొట్ట మొదటి సారిగా గణేశ్ మండపం వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారని అంజనేయులు గుర్తు చేశారు. ఎస్‌ఐ షరీఫ్ వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్‌ఐ సూచించారు. ఈ కార్యక్రమంలో యువసేన యూత్ సభ్యులతో పాటు మండల రెడ్‌క్రాస్ చైర్మన్ రవివర్మ, డాక్టర్ రాజేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండపాల వద్ద పూజలు,అన్నదానాలు



మునిపల్లిలో గణనాథుడికి పూజలు చేసిన ఐడీసీఎంఎస్ మాజీ చైర్మన్ సాయి రెడ్డి



గాజుల్‌పేటలో గణనాథుడి వద్ద పూజలు చేస్తున్న వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షులు దినేష్ ఠాకూర్, తదితరులు

జక్రాన్‌పల్లి/నిజామాబాద్ రూరల్/సిరికొండ/నిజామాబాద్‌సిటీ: వినాయక మండపాల వద్ద నిర్వాహకులు ఆదివారం అన్నదానాలు నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో నెలకొల్పిన సేవా గణపతి వద్ద నిర్వహించిన సామూహిక కుంకుమార్చనలో మహిళలు పాల్గొన్నారు. నగరంలోని వినాయక మండపాల వద్ద కాంగ్రెస్ నాయకులు పూజలు చేశారు.



సేవా గణపతి వద్ద కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు



నగరంలో గణేశ్ పూజలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



పెద్దబజార్‌లోని వైఎస్ఆర్ గణేశ్ మండపం వద్ద పూజలు చేస్తున్న వైఎస్ఆర్ అభిమాని భిక్షపతి

అమరేశం రాజేశ్వరశర్మ పేరిట తెలుగులో గోల్డ్ మెడల్

తెయూ(డిచ్‌పల్లి): ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధిపతిగా సేవలందించిన సంస్కృతాంధ్ర పండితులు ఆచార్య రాజేశ్వరశర్మ పేరిట తెలంగాణ యూనివర్సిటీ తెలుగు విభాగంలో బంగారు పతకం (గోల్డ్ మెడల్) ఇవ్వనున్నారు. ఈమేరకు ఆయన కుమార్తె శ్రీవారి భారతి ఇటీవల రూ. 2లక్షల చెక్కును వర్సిటీ అధికారులకు అందించారు. దీంతో తెలంగాణ విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయనశాఖలో మొదటి శ్రేణిలో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థికి బంగారు పతకం ఇవ్వనున్నారు.

రాజేశ్వర శర్మ నేపథ్యం..

రాజేశ్వర శర్మ 05 సెప్టెంబర్ 1930న కామారెడ్డి జిల్లా చిన్నమల్లారెడ్డి గ్రామంలో సరస్వతి–రాజలింగ సభాపతి దంపతులకు జన్మించారు. విద్యాభ్యాసం అనంతరం ఉపాధ్యాయులుగా, వివేకవర్ధని కళాశాలలో ఉపన్యాసకులుగా, కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో డీన్‌గా, అటు తరువాత ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆచార్యులుగా, తెలుగుశాఖ అధ్యక్షులుగా (1988–1989) సేవలందించారు. సంస్కృతాంధ్ర పండితులు, పరిశోధకులు అయిన అమరేశం 'నన్నెచోడుని కవిత్వము' పేర కుమార సంభవంపై సాధికారిక పరిశోధనా గ్రంథం వెలువరించారు. అనేక కవితలు, రచనలు చేశారు. అలాగే వివిధ సంచికలు, సంకలనాలకు సంపాదకత్వం వహించారు. 2014లో తన ఆత్మకథను «ఆత్మనివేదనం» పేరుతో రచించారు. రాజేశ్వరశర్మ కామారెడ్డిలో స్థాపించిన ప్రాచ్యవిద్యా పరిషత్ సంస్థ ద్వారానే వీరి అన్ని రచనలు ప్రచురించబడ్డాయి.

ఆశవర్కర్లకు రూ.18 వేలు వేతనం ఇవ్వాలి

నిజామాబాద్ సిటీ: ఆశవర్కర్లకు జులై నెల నుంచి నెలకు రూ.18 వేలు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆశావర్కర్లకు ప్రతినెల వేతనం ఆలస్యంగా ఇవ్వడంతో వారు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నార న్నారు. సమ్మె కాలంలో వారికి ఇవ్వాల్సిన బకాయిలు కూడా విడుదల చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆశావర్కర్లు రేణుక, బాలమణి, సుకన్య, స్వప్న, సరిత, రాధికలు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



సిరికొండ: బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆదివారం కాంగ్రెస్ నాయకులు అందించారు. మండలంలోని కొండాపూర్ లో ముగ్గురికి కలిపి రూ.62,500, హుస్సేన్‌నగర్ లో నలుగురికి మంజూరైన రూ.91,000 చెక్కులను నాయకులు అందించారు. పార్టీ మండల ఉపాధ్యక్షుడు మల్లేశ్, గంగారెడ్డి, జాఫర్, కొండాపూర్‌లో బుచ్చన్న, ఆకుల జగన్, శ్రీధర్, చంద్రాగౌడ్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దినేష్ కులాచారి జన్మదిన వేడుకలు



డిచ్‌పల్లి మానవతసదన్ పిల్లలకు పండ్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు



బీజేపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని మానవతసదన్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సదన్ పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పానుగంటి సతీష్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు కర్ని చంద్రకాంత్, మాజీ వైస్ ఎంపీపీ శ్యాంరావు,మాజీ సర్పంచులు కులాచారి సతీష్‌రావు,శివారెడ్డి,శ్రీనివాస్‌గౌడ్,నాయకులు చిటికెల సుదర్శన్‌రెడ్డి,ఉల్లెంగ నవీన్,విఠల్, జీనియస్ నారాయణరెడ్డి, సురేష్,చౌకి లక్ష్మణ్, పరుశురాం,మహిళా అధ్యక్షురాలు సవిత,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో...

సుభాష్‌నగర్: నగరంలోని జిల్లా బీజేపీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి జన్మదినం సందర్భంగా నాయకులు కేక్ కట్ చేశారు. నగరంలోని గుమస్తా కాలనీ దుర్గాదేవి ఆలయంలో యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆమందు విజయ్ కృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు నాగోల్ల లక్ష్మి నారాయణ, న్యాలం రాజు, సతీష్ రెడ్డి, సవిత, విజయ్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడు దినేష్ నిత్యం ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ భరోసా కల్పిస్తున్నాడన్నారు.బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

యోగాతో మానసికోల్లాసం

నిజామాబాద్‌నాగారం: యోగాతో మానసికోల్లాసం కలుగుతుందని మాజీ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొబ్బిలి నర్సయ్య అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని స్థానిక దుబ్బ మున్నూరు కాపు కల్యాణ మండపంలో 6వ జిల్లా స్థాయి యోగాసన క్రీడ పోటీలను జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షులు,యోగరత్న ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ బొబ్బిలి నర్సయ్య జ్యోతి ప్రజ్వలన చేసి యోగా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. యోగరత్న ప్రభాకర్, గౌరవ అధ్యక్షులు యోగా రామచందర్ మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చున్నారు.కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ సంగీత, సాయిలు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా ప్రభుత్వం



బీరప్ప తండాలో నష్టపోయిన పంటలను పరిశీలిస్తున్న మాజీమంత్రి మండవ వెంకటేశ్వరరావు

ధర్పల్లి/సిరికొండ : ప్రభుత్వం అండగా ఉంటుందని, ఎవరు అధైర్య పడొద్దని మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర రావు వరద బాధితులకు భరోసా ఇచ్చారు. మండలంలోని వాడి, బీరప్పతండా, నడిమి తండాలో వర్షాలకు దెబ్బతిన్న ఇళ్లను, పంటలను, రోడ్లను ఆయన ఆదివారం పరిశీలించారు. ముంపుకు గురైన ఇళ్లలో బాధితులను కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముత్యాల చెరువు తెగిపోవడంతో ధర్పల్లి , సిరికొండ మండలాల్లో పంటలకు భారీ నష్టం వాటిలిందని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఐడీసీఎంఎస్ చైర్మన్‌తారాచంద్ నాయక్, కాంగ్రెస్ నాయకులు గోపి, చేలిమెల నరసయ్య, ఆర్మూర్ బాలరాజ్, భగవాన్ రెడ్డి తదితరులున్నారు. సిరికొండ మండలంలోని కొండూర్, కొండాపూర్ గ్రామాల్లో వరదలకు దెబ్బతిన్న పంటలను మండవ వెంకటేశ్వర్‌రావు పరిశీలించారు. పంటల నష్టం గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధితులకు పరిహారం అందేలా చూస్తానని ఆయన తెలిపారు.

వక్ఫ్ ఆస్తులను బీసీలకు పంచే దమ్ము ఉందా..!

- తప్పుల తడకగా బీసీ కులగణన
- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్



మాట్లాడుతున్న ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన బీసీ రిజర్వేషన్ బిల్లు పైన నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ శాసనసభ మీడియా పాయింట్ వద్ద ఆదివారం స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన బీసీ కుల గణన లెక్కలు తప్పుల తడక అని ధన్ పాల్ ఆరోపించారు. ప్రభుత్వం వెల్లడించిన గణాంకాల ప్రకారం హిందూ బీసీలు 46.25 శాతం అని, ముస్లిం, బీసీలు 10.8 శాతం అని తెల్చి ముస్లింలను బీసీ వర్గంలో చేర్చి బీసీల హక్కులను కాలరాసే ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీసీ బిడ్డల రిజర్వేషన్లను ముస్లింలకు పంచిపెట్టి రేవంత్ సర్కార్ కు ముస్లింల వక్ఫ్ భూములను బీసీ బిడ్డలకు పంచె దమ్ము ఉందా అని ప్రశ్నించారు. బీసీ డిక్లరేషన్ బిల్లు కాదని, ముస్లిం రిజర్వేషన్ బిల్లు అని వ్యాఖ్యానించారు. 42 శాతం మొత్తం రిజర్వేషన్ బీసీలకే రావాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చాలని లేదంటే ఏ స్థానిక ఎన్నికల కోసం కాంగ్రెస్ ఈ డ్రామాలు ఆడుతుతుందో అదే స్థానిక ఎన్నికల్లో బీసీ బిడ్డలు కాంగ్రెస్ ను బొంద పెట్టడం ఖాయం అని హెచ్చరించారు.

రాహుల్ గాంధీ వ్యాఖ్యలు సరికాదు



నినాదాలు చేస్తున్న బీజేపీ నాయకులు

సుభాష్ నగర్: మహిళలపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు సరికాదని, వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ శివాజీ చౌక్ లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా లక్ష్మి నారాయణ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం లేదని, ఎన్నికలు సరిగ్గా జరగలేదని అమెరికాలో రాహుల్ గాంధీ దేశ ప్రతిష్ఠను దెబ్బతీశారని ఆరోపించారు. రాహుల్ గాంధీ మహిళల గౌరవాన్ని కించపరచడం పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు న్యాలం రాజు, మండల అధ్యక్షులు గడ్డం రాజు, ఇప్పకాయల కిషోర్, నాగరాజు, తారక్ వేణు, ఆనంద్ రావు, మాజీ కార్పొరేటర్ వెల్డింగ్ నారాయణ, వీరేందర్, మఠం పవన్, ఆనంద్, పవన్ ముందడ, హరీష్ రెడ్డి, భాస్కర్, కస్తూరి కష్ణ, టీంకుల్ గౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం నాయకుల ముందస్తు అరెస్ట్

నరేంద్ర మోదీ తల్లిపై చేసిన అనుచిత వ్యా ఖ్యలకు నిరసనగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేయడానికి వెళ్తుండగా బీజేవైఎం నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. అక్రమ అరెస్టులతో భయపెట్టలేరని బీజేవైఎం నాయకులు హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సతీష్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్నాటి కార్తీక్ కుమార్, అఖిల్, రాజశేఖర్ ఉన్నారు.

బీసీల చిరకాల వాంఛ నెరవేరింది



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నిజామాబాద్ సిటీ: రాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లపై ఏకగ్రీవ తీర్మానం చేయడంపై నగర కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లాకేంద్రంలో ఆదివారం అంబేడ్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, నుడా చైర్మన్ కేశ వేణు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసీల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. బీసీల చిరకాల వాంఛ నెరవేరిందన్నారు. కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్, క్రమశిక్షణాసంఘం సభ్యుడు జీవి రామకృష్ణ, ఆర్టీఏ సభ్యుడు నరేందర్, రామర్తి గోపి, సుభాష్ జాదవ్, మఠం రేవతి, పోల ఉష, పుప్పాల విజయ, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ప్రమోషన్ల ఘనత కాంగ్రెస్ పార్టీదే

నిజామాబాద్ అర్బన్: ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని నుడా చైర్మన్ కేశవేణు పేర్కొన్నారు. ఆదివారం కేర్ డిగ్రీ కళాశాలలో బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఇటీవల గెజిటెడ్ హెడ్ మాస్టర్‌గా పదోన్నతులు పొందిన బీసీ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ బీసీలకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పేర్కొన్నట్లు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. కార్యక్రమంలో బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ, అసోసియేటెడ్ అధ్యక్షులు మోహన్, గౌరవ అధ్యక్షులు కైరంకొండ బాబు, కార్యనిర్వాహక అధ్యక్షులు కంచరి రవి కుమార్, కొట్టాల రామకృష్ణ, గౌరవ సలహాదారులు రమణ స్వామి, కొట్టూరు రమేష్, సత్యనారాయణ, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, రామకృష్ణ, శంకర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు సామగ్రి అందజేత



కొండూర్‌లో బాధితులకు దుప్పట్లు అందిస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

ధర్పల్లి/సిరికొండ : వరద బాధితులకు వివిధ గ్రామాల దాతలు అండగా నిలుస్తున్నారు. ధర్పల్లి పెద్ది ముదిరాజ్ సంఘం తరఫున వాడి గ్రామంలోని వరద బాధితులకు నిత్యవసర సరుకుల సామగ్రి కిట్లను ఆదివారం అందజేశారు. సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో వరద బాధితులకు హొన్నాజీపేట్ సొసైటీ ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేశారు. అలాగే కొండూర్ గ్రామంలోని బాధితులకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో 50 నిత్యావసర సరుకుల కిట్లు, దుప్పట్లను పంపిణీ చేశారు. కొండూర్ వరద బాధితులను ఆపన్న హస్తాలు ఆదుకుంటున్నాయి. జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ వైద్యుడు శ్రీనివాస్‌రావు శివకుమారి దంపతులు 13 క్వింటాళ్ల బియ్యం, 50 కిలోల కందిపప్పు, హుస్సేన్‌నగర్ గ్రామస్తులు 25 సంచుల బియ్యం, న్యావనంది గ్రామస్తులు 3 క్వింటాళ్ల బియ్యం,సిరికొండ గ్రామస్తులు 150 కిలోలబియ్యం, దుబ్బాక గ్రామస్తులు మూడు క్వింటాళ్ల బియ్యం, ధర్పల్లి మండలం దుబ్బాకకు చెందిన హిందూ గణేష్ మండలి సభ్యులు నిత్యావసర సరుకులు, రావుట్ల ఆదర్శ యూత్ సభ్యులు పది సంచుల బియ్యం అందజేశారు. ధర్పల్లి మండలం గోవింద్‌పల్లికి చెందిన ఫ్రెండ్స్ యూత్ సభ్యులు 200 మందికి భోజనం ఏర్పాటు చేశారు. కొండూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ ఎల్లయ్య 25 వేల నగదు అందించారు. ఈకార్యక్రమంలో సొసైటీ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, వైస్ చైర్మన్ రాంరెడ్డి, సీఈవో గంగనర్సయ్య, ఏఎంసీ డైరెక్టర్ సంపత్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు లింబాద్రి, గంగారం, భానుచందర్, గడీల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు నాగేంద్రబాబు, రూరల్ ఉపాధ్యక్షుడు నవీన్‌రెడ్డి, మండలాధ్యక్షుడు ప్రవీణ్ వీరు, ప్రధాన కార్యదర్శి పురుషోత్తం, ప్రవీణ్, సోషల్ మీడియా కన్వీనర్ రవి, ప్రసాద్, సునీల్, రెంరెడ్డి, కృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.